Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం, జులై 25, 2026



## త్రాగునీటి అవసరాలకు
# గోదావరి జలాలు...

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**టీ మీడియా,జులై24,ఖమ్మం:**రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి  శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ రెడ్డిగూడెం వద్ద నీటి ప్రవాహాన్ని  పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం దిశానిర్దేశం చేశారు.ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది.ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది.  రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 27వ రోజుకు చేరిన కేటీపీఎస్ ఉద్యోగుల నిరసనలు

**-ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**టీ మీడియా, జులై24 , పాల్వంచ :** తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) పిలుపు మేరకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లోని యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఏహెచ్‌పీ), కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ) విభాగాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేటీపీఎస్‌లో ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు శుక్రవారంతో 27వ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా పాల్వంచ అంబేడ్కర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్లు పాల్గొని నినాదాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత, ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించాలంటే ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. వైటీపీఎస్‌లోని ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉద్యోగుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు, రాష్ట్ర విద్యుత్ రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కేటీపీఎస్‌ను సందర్శించిన ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజెన్‌కో సీఎండీ హరీష్‌కు జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసి తమ అభ్యంతరాలను వివరించారు.ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, సెక్రటరీ జనరల్ కరుణాకర్ రెడ్డి, జేఏసీ నాయకులు ఉమామహేశ్వరరావు, బ్రహ్మజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, ప్రభాకర్, అఖిల్, మధుబాబు, మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, సంపత్, చంద్ర కళాధర్, భాగ్యరాజు, పావని, రిజ్వానా, లక్ష్మి, వాహిని తదితరులు పాల్గొన్నారు.




## త్రాగునీటి ఎద్దడి లేకుండా
# పటిష్ట కార్యాచరణ

**-. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**టీ మీడియా, జులై24 , ఖమ్మం:**ఎల్నినో దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహనపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామం వారీగా త్రాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గ్రామాలు మిషన్ భగీరథ నీటిపై ఆధారపడేవి, స్థానిక వనరుల లభ్యతపై స్పష్టంగా స్టడీ చేయాలని, ఏ ఏ వనరులని వాడుకోవచ్చు, ఏ ఏ వనరులను రీ జనరేట్ చేసుకోవచ్చొ చూడాలన్నారు. గ్రామ గ్రామం క్షేత్ర స్థాయిలో సందర్శించి నీటి వనరుల గుర్తింపు చేయాలన్నారు.గ్రామ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి, ఎల్నినో పరిస్థితులు వివరించి, త్రాగునీటి, సాగునీటి, విద్యుత్ పొదుపుగా వాడడంపై చైతన్యం కల్పించాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నీటి వనరులలో నీరు వృధా, మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. త్రాగునీటిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని, వచ్చే జూన్, జూలై వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, వివో భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్ ల గుర్తింపు చేయాలని, సూచించిన లక్ష్యం మేరకు ఫామ్ పాండ్ ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఈ ఇర్రిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఈ మిషన్ భగీరథ శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కోటమైసమ్మ జాతర దుకాణాల వేలం పూర్తి..

**రూ.2.20 లక్షలు పెరిగిన ఆదాయం**

**టీ మీడియా,జులై24,సింగరేణి(కారేపల్లి):** దసరా ఉత్సవాల సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మతల్లి ఆలయంలో నిర్వహించనున్న జాతర దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన వేలంపాటలను దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం నిర్వహించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి వేలం ద్వారా రూ.2.20 లక్షల అదనపు ఆదాయం సమకూరడం విశేషం.దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో జరిగిన వేలంపాటల్లో 11 రోజుల పాటు కొబ్బరికాయలు,పూజా సామగ్రి విక్రయాలు,లడ్డు--పులిహోర దుకాణం,కొబ్బరి చిప్పల సేకరణ హక్కు,ఐస్‌క్రీమ్ విక్రయాలు తదితర నాలుగు అంశాలకు వేలం నిర్వహించారు.వేలంలో కొబ్బరికాయలు,పూజా సామగ్రి విక్రయ హక్కు రూ.5.01 లక్షలకు,లడ్డు--పులిహోర దుకాణం రూ.1.75 లక్షలకు,కొబ్బరి చిప్పల సేకరణ హక్కు రూ.1.83 లక్షలకు,ఐస్‌క్రీమ్ విక్రయ హక్కు రూ.43 వేలలకు దక్కింది.కాగా,పుట్నాలు--పేలాలు మరియు మిఠాయి దుకాణాలకు సంబంధించి వేలంపాటలు జరగలేదని ఆలయ ఈవో కటుకూరి





## మాదారంలో నీటి వనరుల పరిశీలన..

### ముందస్తు చర్యలకు అధికారుల సూచనలు

**టీ మీడియా,జులై24,సింగరేణి(కారేపల్లి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో ఎంపీఓ రవీంద్ర ప్రసాద్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ నీటి వనరులను పరిశీలించారు.గ్రామంలో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్‌కు సూచించారు.గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించిన అధికారులు,దాని నిర్వహణపై సర్పంచ్‌ను అభినందించారు.అలాగే గ్రామపంచాయతీలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను సమీక్షించి,ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామంలోని పాత బోర్లను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్,కాంగ్రెస్ నాయకులు అజ్మీర నరేష్,గుర్రం నర్సింహారావు,కాసాని లక్ష్మీనారాయణ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సిబ్బంది కొరతతో ఇబ్బందులు

**టీ మీడియా జూలై 24 కామేపల్లి**

:మండల తహశీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న కార్యాలయం తహసిల్దార్ ి ప్యూటీ తహసీల్దార్ మినహా మిగిలిన ఆఫీస్ సెక్షన్ పోస్టులన్నీ ఖాళీగా ఉండటంతో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయి. పనులన్నీ తహసీల్దార్, డీటీ చేసుకోవలసి వస్తుండటంతో వారు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు.ఉండటం వల్ల ప్రజలు రోజూ అనేక అవస్థలు పడుతున్నారు. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, భూ సమస్యల పరిష్కారం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ పాస్పుస్తకాలు, ఇతర రెవెన్యూ సేవల కోసం వచ్చే వివిధ గ్రామాల ప్రజలు అధికారులకోసం గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వన్ సర్కిల్, టైపిస్ట్, జూనియర్/సీనియర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడటంతో ఫైళ్లు ముందుకు కదలడం లేదు. దీనివల్ల దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. సర్టిఫికెట్ల కోసం మండల తహసీల్దార్ కార్యాలయం రావడం జరుగుతుంది.సిబ్బంది కొరతతో కార్యాలయంలోని ఉన్నతాధికారులు, తో ముందుకు పోతే నూయి, వెనక్కి పోతే గొయ్యి లాగా తయారైంది. ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపించాలంటే ఉన్న సిబ్బంది వాళ్ల విధుల్లో నిమగ్నం కావడం, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసే నాధుడు కరువై ఆఫీస్ మొత్తం వేలవబోతుంది వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను , భర్తీ చేయాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ సార్ ఉన్నతాధికారులు వేడుకుంటున్నారు.

## కోటమైసమ్మ జాతర దుకాణాల వేలం పూర్తి..

వెంకటయ్య,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు తెలిపారు.ఈ ఏడాది నిర్వహించిన నాలుగు అంశాల వేలం ద్వారా గత ఏడాదితో పోలిస్తే రూ.2.20 లక్షల అధిక ఆదాయం లభించిందని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ, ఆలయ సిబ్బంది పర్సా సాయి,గణితి నారాయణ,మూడ్ మోహన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు, సంక్షేమం కోసం ఆందోళన తప్పదు

### -సిపిఐ శిక్షణా తరగతుల్లో బాగం

**టీ మీడియా ,జులై 24 ,కామేపల్లి :** సైద్ధాంతిక పునాదుల మీద కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈ దేశంలో వర్గ పునాది కలిగి ప్రజాసంక్షేమం, హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు -మాత్రమేనన్నారు. కామేపల్లి, కారేపల్లి మండలాల సిపిఐ సభ్యుల శిక్షణా తరగతులు శుక్రవారం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో జరిగాయి. శిక్షణా తరగతులు ప్రారంభించిన హేమంతరావు మాట్లాడుతూ పార్టీ సభ్యులు నిరంతరం రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలను చేపట్టాలన్నారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. ఇదే సమయంలో దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయమే ప్రధానం గల మన దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది వ్యవసాయ రంగాన్ని వదిలి ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళు ్నారని తెలిపారు. రానున్న కాలం మరింత గడ్డుకాలం కానుందని ఆయన తెలిపారు. విదేశాలు ముఖ్యంగా అమెరికా నుంచి సుంకం లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు మోడీ సర్కార్ ఒప్పందం కుదుర్చుకుందని దీనితో దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించదని హేమంతరావు తెలిపారు. దీనితో రైతాంగం రోడ్డెక్కక తప్పదని =భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేయాలన్నారు. హక్కులు హరించడంలో ముందు వరుసలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ కల్పనలో ఘోరంగా విఫలమైందన్నారు. గ్రామీణ పేదల ఉపాధి కోసం తీసుకు వచ్చిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి జీ రాంజీ పథకాన్ని



తీసుకు వచ్చిందని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని పంటల బీమా అమలు చేయలేదని రుణ మాఫీ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదన్నారు. మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చలేదన్నారు. హామీల అమలు కోసం పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో ప్రస్తుత రాజకీయాలు- సిపిఐ కర్తవ్యాలు అనే అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, భారత జాతీయోద్యం కమ్యూనిస్టు పాత్ర అనే అంశాన్ని జమ్ముల జితేందర్రెడ్డి, కులం, మతం వర్గ పోరాటం అనే అంశాన్ని శింగు నర్సింహారావు బోధించారు.



## పాత లింగాల కేజీబీవీలో యూనిఫాంల పంపిణీ

**టీ మీడియా జులై 24 కామేపల్లి:**మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో 260 మంది విద్యార్థినులకు 260 జతల స్కూలు యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర సుజాత, మాజీ ఎంపీటీసీ జగన్నాథ్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, వివో అధ్యక్షురాలు చామంతుల రమ, ఏపీఎం వెంకట రామారావు, సిసి సుభద్ర, గ్రామ దీపిక దొప్ప ఉమా, టైలర్ కొండ సావిత్రి, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు చామంతుల విశ్వనాథం, దమ్మాలపాటి సైదులు, దొప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## నీట్ పేపర్ లీక్‌పై బీఆర్‌ఎస్వి ఆందోళన

### ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలి

### జూపల్లి రాము

**టీ మీడియా,జులై24,సింగరేణి(కారేపల్లి):** నీట్ పేపర్ లీక్ ఘటనపై విద్యార్థులకు అండగా బీఆర్‌ఎస్వి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్వి నాయకుడు జూపల్లి రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూపల్లి రాము మాట్లాడుతూ,ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.విద్యార్థుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహా ధర్నాలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి బీఆర్‌ఎస్వి నాయకులు,విద్యార్థులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల హక్కుల పరిరక్షణకు గళం వినిపించారు.



# కెటిఆర్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, జులై 24 ,కూసుమంచి:**భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు 50 వ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రం కూసుమంచిలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండాలు పట్టుకొని ఖమ్మం సూర్యాపేట రోడ్డు మీదుగా పెద్ద సంఖ్యలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరారు. జన్మదిన కేకు కట్ చేసి, బాణాసంచా కాల్చి, కె టి ఆర్ జిందాబాద్ అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. ఒకరికొకరు కేక్, స్వీట్లు తినిపించుకొని ఉత్సాహంగా సందడి చేశారు. దేవుని దయతో కల్వకుంట్ల తారక రామారావు కి నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలు చేకూరాలని కోరుకుంటూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదరణ, అభిమానంతో ప్రజాసేవలో మరింత ముందుకు కొనసాగాలని జిల్లా బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు మళ్ళీదు వెంకటేశ్వరరావు, జరుపుల బాలాజీ, కూసుమంచి మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు వేముల వీరయ్య ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపే రాము, పార్టీ నాయకులు నాగయ్య, వెంకన్న మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.